

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 20 ఏప్రిల్ 2024


## ఓటమి భయంతో ముఖ్యమంత్రి ఎన్నికల వాతావరణాన్ని చెడగొడుతున్నారు

* అరాచక పరిస్థితులు సృష్టించి లబ్ది పొందాలని చూస్తున్నారు
* శ్రీ పవన్ కళ్యాణ్ మీద సీఎం చేసిన వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘనే
* ఎన్నికల సంఘం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి
* శ్రీ జగన్ వ్యాఖ్యలపై చీఫ్ ఎలక్టోరల్ అధికారికి జనసేన నేతల ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: "ముఖ్యమంత్రికి ఓటమి భయం పట్టుకుంది. ఆ భయంతోనే ఇబ్బందికర వ్యాఖ్యలు చేస్తూ ఎన్నికల వాతావరణాన్ని చెడగొడుతున్నారు. అరాచక పరిస్థితులు సృష్టిస్తున్నార"ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్ స్పష్టం చేశారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని భీమవరం సభలో శ్రీ జగన్ మాట్లాడిన భాష గర్హనీయమన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఏ మాత్రం చట్టం మీద గౌరవం లేకుండా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి యధేచ్ఛగా కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారని స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఉద్దేశించి ఈ నెల 16వ తేదీన భీమవరం సభలో ముఖ్యమంత్రి చేసిన దిగజారుడు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ శ్రీ ముఖేష్ కుమార్ మీనాకు శ్రీ శివశంకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ అమ్మిశెట్టి వాసు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీ శివశంకర్ మీడియాతో మాట్లాడుతూ.. "శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితాన్ని పదే పదే ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి మహిళలను తప్పుదోవ పట్టించడం ద్వారా లబ్ది పొందాలని చూస్తున్నారు. ఇలాంటి భాష వల్ల ఎన్నికల వాతావరణం చెడిపోతుంది. రాష్ట్రంలో భయానక పరిస్థితులు సృష్టించి తద్వారా తిరిగి గెలవాలని కుట్రలు పన్నుతున్నారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరాము. ఇటువంటివి పునరావృతం కాకుండా నిరోధిస్తారని భావిస్తున్నామ"ని అన్నారు.



* తొలి రెండు రోజుల్లో 7 స్థానాల్లో నామినేషన్లు

నామినేషన్ల ప్రక్రియ మొదలైన తొలి రెండు రోజుల్లో ఏడు స్థానాల్లో జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని శ్రీ శివ శంకర్ తెలిపారు. జనసేన నాయకులు, శ్రేణులతోపాటు మిత్ర పక్షాలయిన టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలు సమధికోత్సాహంతో పాల్గొన్నారన్నారు. నామినేషన్ల వేళ ప్రజల నుంచి వస్తున్న అశేష స్పందన చూస్తుంటే కూటమి గెలుపు కళ కనిపిస్తోంది అన్నారు.

* తొలి రెండు రోజుల్లో జనసేన అభ్యర్థుల నామినేషన్ల వివరాలు

నెల్లిమర్ల – శ్రీమతి లోకం మాధవి
అనకాపల్లి – శ్రీ కొణతాల రామకృష్ణ
యలమంచిలి – శ్రీ సుందరపు విజయ్ కుమార్
కాకినాడ రూరల్ – శ్రీ పంతం నానాజీ
తాడేపల్లిగూడెం – శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్
నిడదవోలు – శ్రీ కందుల దుర్గేష్
రైల్వే కోడూరు – శ్రీ అరవ శ్రీధర్

## భారీ ర్యాలీతో బొలిశెట్టి నామినేషన్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం: పెంటపాడు మండలం, కే పెంటపాడు గ్రామం నందు శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయం నుండి ఉమ్మడి పార్టీల నాయకులతో కార్యకర్తలతో భారీ ర్యాలీగా వచ్చి తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఆఫీస్ నందు నామినేషన్ దాఖలు చేసిన జనసేన – తెలుగుదేశం – భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.

## గాజులరేగలో బహిరంగ సభలో పాల్గొన్న శ్రీమతి పాలవలస యశస్వి




శతఘ్ని న్యూస్: విజయనగరం: ఎన్నికల ప్రచారంలో భాగంగా గాజులరేగలో జరిగిన బహిరంగ సభలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ కేంద్ర మంత్రివర్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిని పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మరియు పార్లమెంట్ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. శుక్రవారం గాజులరేగ "మెయిన్ రోడ్ సాయిబాబా గుడి వద్ద జరిగిన బహిరంగ సభ"లో మన జనసేన, తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

## సీతారామపురం సౌత్ గ్రామంలో మన కోసం మన నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, సీతారామపురం సౌత్ గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ, నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జీ, కలవకొలను తాతాజీ, బండారు పటేల్ నాయుడు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, పులపర్తి వెంకటేశ్వరరావు, కొండవీటి త్రినాధ్, గుబ్బల మార్రాజు, బందెల రవీంద్ర, ఇంటి మురళీ, రావి బుజ్జి, మారిపోయిన శ్రీను, జంపన గణపతి రాజు, జంపన సుబ్బరాజు, రావి దొరబాబు, కొండవీటి చంటి, కొండవీటి వెంకట్, మందపల్లి రాజు, కైల మణికంఠ, అడబాల బాబు, పెనుగొండ శ్రీను, వాస్కూరి, బద్రి, యాదంరెడ్డి సత్తిబాబు, మేడిది నారాయణ మూర్తి, కొడవర్తి బన్నీ, కొండవీటి పద్మరాజు, గంగిబోయిన బాబీ, కలవకొలను కళ్యాణ్, జంపన బలరామరాజు, నడిపూడి పండు, మారంపూడి రాము, మారుమోయిన రామాంజనేయులు, ఎం దిలీప్, ఆముదాలపల్లి వెంకటాచర్యులు, కొండవీటి వీర రాఘవులు, రావి వీరాస్వామి, ఆకన సుబ్రహ్మణ్యం, కొండవీటి వేంకటేశ్వర స్వామి, దొండపాటి రత్నారాజు, వాహనం కుమార్, దండుబోయిన నాగేశ్వర్ రావు, దొంగ శ్రీరామ చంద్రుడు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 20 ఏప్రిల్ 2024




## ఘనంగా పంతం నామినేషన్






శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం విశేషంగా తరలివచ్చిన తన అభిమానులకు జనసైనికులకు తెలుగుదేశం, బిజెపి, నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఇంత అభిమానం చూపిస్తు నా గెలుపుకు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. తాను గెలిచిన వెంటనే గత ఐదు సంవత్సరాలుగా వెనుకబడిన కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని సీనియర్ టిడిపి నాయకులు పిల్లి సత్యనారాయణ మూర్తి దంపతుల తో కలిసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని అన్నారు, అలాగే పేద మధ్య తరగతి వారికి ప్రభుత్వం తరపున రావలసిన అన్ని పదకాలను అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్ల వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారని, అక్కడ జగన్ నీ, ఇక్కడ కన్నబాబుని గద్దె దించాలని ప్రజలు స్వచ్ఛందంగా జనసేన పార్టీ లోనికి చేరుతున్నారన్నారు. పెద్ద ఎత్తున మహిళలు చేరడం శుభ సూచకం అని అన్నారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో కనీస మౌలిక సదుపాయాల్ని కల్పించడంలో విఫలమైందని. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. వైద్యం పరంగా కాకినాడ జిజిహెచ్ వద్ద ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలకు చికిత్సలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కన్నబాబు ఈ ఐదేళ్లలో ఉత్సవ విగ్రహాల ఉన్నారే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని ఎలక్షన్ కు ముందు రోజు ఓటర్లను మభ్య పెట్టేందుకే దొంగ పట్టాలను పంపిణీ చేయనున్నారని కాకినాడ సిటీలో పెద్ద దొంగ, రూరల్ లో చిన్న దొంగ దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని, ఇప్పటికే కాకినాడ రూరల్ లో దొంగ నోట్ల వ్యాన్ తిరుగుతున్నట్లు తమకు అనుమానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, సినీ నటుడు పృథ్వీరాజ్, టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షుడు రామస్వామి, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వర రావు, సీతయ్య దొర, రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీ-టైం పాయింట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముమ్మారెడ్డి



శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గంలోని జె ఎన్ టి యు నుండి హైటెక్ సిటీ రోడ్డు 3వ పేస్ (కె ఎస్ బేకర్) ఎదురుగా భవిరెడ్డి భూశంకర్ దంపతులు నూతనముగా ఏర్పాటుచేసిన టీ-టైం పాయింట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి టీ-టైం షాపుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందని, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు యువత స్వయం ఉపాధికై రుణాల రూపేనా సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, అంజి, పులగం సుబ్బు, షణ్ముఖ, సామన రాజు, వెంకటేశ్వరరావు, బాల కోటేశ్వరరావు, శేఖర్, అనిల్, చిన్నం దేవ సహాయం, సుబ్బారావు (సుబ్బు), తోట మురళి మరియు భూశంకర్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డి నామినేషన్లో పాల్గొన్న అళహరి సుధాకర్



శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం నుంచి జనసేన-టిడిపి-బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం కావలి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. తన నివాసంలో జనసేన, టిడిపి, బీజేపీ పార్టీల నాయకులతో మీటింగ్ ఏర్పాటుచేసి అక్కడి నుండి బయలుదేరి ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆర్డీవో సీనా నాయక్ కు మధ్యాహ్నం ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి మరియు ఆయన కుమార్తె సంహితా నామినేషన్ లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆర్డీవో కార్యాలయం ముందర విలేకరుల సమావేశంలో కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ తో గెలిపించి ఆదరించాలని కోరారు. అదే విధంగా నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కృష్ణారెడ్డి వెంట జనసేన ఇంచార్జి అళహరి సుధాకర్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ యాదవ్, పాల్గొన్నారు. వెంకటేశ్వర రావు, సీతయ్య దొర, రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాపు ఫెడరేషన్ పేరుతో పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తాం: యన్నం రాము



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని కాపు ఫెడరేషన్ పేరుతో చోటా మోటా వీధి నాయకులు విమర్శిస్తే పద్ధతిగా ఉండదని జనసేన పార్టీ సెంట్రల్ జోన్ మెంబర్ యన్నం రాము ఘాటుగా స్పందించారు. రాష్ట్ర బలిజ ఫెడరేషన్ అధ్యక్షుడిగా చలామణి అవుతున్న కునపరెడ్డి శివ శంకర్ రావు, పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి మాట్లాడిన మాటలకు స్పందిస్తూ, వీరు ఏనాడు బలిజలకు చేసిందేమీ లేదని, కాపు ఫెడరేషన్ పేర్లతో పబ్బం గడుపుకుంటూ పవన్ కళ్యాణ్ కి రాజకీయాలు ఎలా చేయాలో వీళ్ళు చెప్తున్నారని, వీరి వల్ల పైసా ఉపయోగం ఉండదని అన్నారు. 2004లో అధికారంలోకి వస్తే కాపులకు రిజర్వేషన్ ఇస్తానని హామీ ఇచ్చి గెలుపొందిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత 5% కోటాను ఇతరులకు ఇచ్చి, కాపుల రిజర్వేషన్ల ఆశలు సమాధి చేసిన కుటుంబానికి మీరు పాలేరికం చేస్తున్నారని తీవ్రంగా స్పందించారు. పాలేరికం ఎవరైనా చేసుకోవచ్చని దానికి మేము వ్యతిరేకం కాదని, కానీ ఇతరులు పార్టీ ఎలా నడపాలో ఈ పాలేర్లు చెప్పటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వేలకోట్ల ఆస్తులతో, తండ్రి వారసత్వంతో పార్టీ నడుపుతూ, 2019లో అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం కాపుల అభివృద్ధికి 2000 వేల కోట్లు, అలా 5 సంవత్సరాలలో 10 వేల కోట్లు ఇస్తానని చెప్పి మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ గారిని అడిగే దమ్ము ఈ పాలేరులకు లేదని అన్నారు. 10 సంవత్సరాల నుంచి ప్రతిపక్షంలో ఉంటూ సమస్యలపై పోరాడుతూ, తన సొంత డబ్బులను 30 కోట్లు పైనా రైతులకు పంచిన పవన్ కళ్యాణ్ గారిని పార్టీ ఎలా నడపాలో చెప్పే స్థాయి ఈ వీధి పాలేర్లకు లేదని తీవ్రంగా స్పందించారు. ప్రస్తుత నాయకులలాగ ఒక్కొక్క నియోజకవర్గానికి వందల కోట్లు ఖర్చు పెట్టేంత ఆర్థిక స్థోమత, అక్రమ సంపాదన పవన్ కళ్యాణ్ గారి దగ్గర లేదని, అదే విధంగా రాష్ట్రాన్ని కాపాడాలంటే పొత్తులు తప్పనిసరనీ తెలిపారు. సొంత చెల్లి, తల్లి వదిలేసి, బాబాయిని నరికిన వారికి మద్దతుగా ఉన్న నాయకుడికి పాలేరికం చేస్తున్న ఈ పాలేర్లు నోరు అదుపులో ఉంచుకోవాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారికి రాష్ట్ర వ్యాప్తంగా బడుగు, బలహీన, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల తో పాటు, కాపులు మద్దతు పూర్తి స్థాయిలో ఉందని, రాబోయే ఎలక్షన్లలో కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని తెలిపారు. ఇదే అనుసుగా భవిష్యత్తులో ఎవడైనా కాపు నాయకుడు అని చెప్పి పవన్ కళ్యాణ్ గారిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే తగిన బుద్ధి చెప్తామని తెలిపారు.

## రాజీవ్ కాలనీ పంచాయతీలో జనసేన – టిడిపి-బిజెపి కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం అనంతపురం అర్బన్ నియోజకవర్గం రాజీవ్ కాలనీ పంచాయతీలో 2024 ఎన్నికల ప్రచారం. జనసేన – టిడిపి-బిజెపి కూటమి ఉమ్మడి అనంతపురం అర్బన్ నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థిగా దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 20 ఏప్రిల్ 2024




## నిత్యవసర ధరలను అదుపుచేయలేని జగన్ ప్రభుత్వం



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఊదరగొడుతున్న జగన్ పాలనలో నిత్యావసర ధరలు రెండింటలయ్యాయని, దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల వంటిళ్లలో మంటలురేగుతున్నాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైపీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసరాల ధరలు సగటున 30 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగాయని, సామాన్యులు పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, కంది పప్పు, పంచదార, నూనెల ధరలు ఆకాశాన్నంటాయని, అయిదేళ్ల కిందటితో పోలిస్తే ఉప్పులు, పప్పులు ఇతర సరకుల రూపంలో నెలకు రూ.2వేలకుపైగా అదనపు భారం పెరిగిందన్నారు. సన్న బియ్యం ధర క్రమంగా పెరిగి గతంలో రూ.40 ఉండగా ఇప్పుడు అది రూ.55పైగానే ఉందన్నారు. ఇదే సమయంలో తక్కువ ధరలకు రేషన్ డిపోల్లో పంపిణీ చేసిన సందర్భం లేదన్నారు. సంక్షేమ పథకాలు అంటూ ఊదర గొడుతూ ఎన్నికల ప్రచారం చేసుకుంటున్న జగన్ పెరిగిన ధరలపై ఏం సామాధానం చెబుతారంటూ నిలదీశారు. జగన్ పాలనలో ఏం కొనేటట్టులేదు. ఏం తినేటట్లు లేదంటూ ఎద్దేవా చేశారు. ధరల నియంత్రణపై చర్యలేవి? ధరల నియంత్రణపై పాలకులకు కనీస శ్రద్ధ లేదని. గత టీడీపీ పాలనలో ప్రతి నెలా జిల్లాస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన జరిగేవని గుర్తు చేశారు. ఇలా నెల రోజుల వ్యవధిలో వివిధ రకాల ధరలను సమీక్షించేవారని. ఏవైనా సరకుల ధరలు పెరిగితే ఇతర ప్రాంతాల నుంచి వాటిని రప్పించి తక్కువ ధరకు రైతు బజార్లలో విక్రయించేవారని తెలిపారు. గతంలో ధరలు పెరిగితే స్థానికంగా టోకు, చిల్లర వర్తకులతో చర్చించి నియంత్రణకు చర్యలు చేపట్టేవారని, ఇప్పుడు జేసీ అధ్యక్షతన కమిటీలున్నా సమావేశమవడమే అరుదుగా మారిందన్నారు. బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరిగినా పట్టించుకొనే వారే కరువయ్యారని మండిపడ్డారు. ధరలు పెరిగినంత వేగంగా ప్రజల ఆదాయాలు పెరగలేదని, ఏటా సరకులు ధరలు అమాంతం పెరగడం వల్ల వంటింటి ఖర్చులు రెట్టింపు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## వైసిపి పార్టీకి రాజోలులో భారీ షాక్

శతఘ్ని న్యూస్: రాజోలు: సఖినేటిపల్లి మండలం, అప్పనరామునిలంక గ్రామంలో మాజీ సర్పంచ్ బర్రె శ్రీను ఆధ్వర్యంలో రాజోలు నియోజక వర్గంలో అనేక గ్రామాల సంభధించిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికీ చెందిన మహిళలు, యువకులు, నాయకులతో పాటు, ఎస్సీ సామాజిక వర్గం మరియు ఇతర బీసీ సామాజిక వరానికీ చెందిన వారితో కలిసి సుమారు 700 మంది వైసిపి పార్టీనీ వీడి జనసేన, టీడిపి, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్ధి దేవ వరప్రసాద్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.



## జనసైనికుడు చందుకు అండగా జనసేన



శతఘ్ని న్యూస్: వి.ఆర్.పురం మండలంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు పూర్తిగా దెబ్బతిని రాజమండ్రిలో చికిత్స పొంది ఆర్ధిక ఇబ్బందులతో బాధపడుతున్న జనసైనికుడు పెట్ట చందుకు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ అధ్వర్యంలో రాజుపేట కాలనీ వెళ్లి చందుకు 8,000 రూపాయలు ఆర్ధిక సహాయం మరియు పండ్లు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కుర్ల రాజశేఖర్ రెడ్డి మరియు జనసైనికుల సహకారంతో నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీల, ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి అంజనరావు, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, యూత్ నాయకులుపవన్ కళ్యాణ్, ముంజపు సాయిరాం, జంగాల కిరణ్, కృష్ణ, పెట్ట నాగేంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పాటూరులో పోటెత్తిన ప్రభంజనం



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం పాటూరు పంచాయతీలో ఉదయం 7 గంటలకు ప్రారంభం అయిన జనసేన, బిజెపి, టిడిపి కూటమి ప్రచారం రాజంపేట పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో అట్టహాసంగా పాటూరు గ్రామంలో అడుగు అడుగునా మంగళ హారతులు, పూల మాలలు, డప్పు వాయిద్యాలతో కనీ వినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఖాదర్ బాషా ఆహ్వానం మేరకు అల్పాహారంకు హాజరైన నాయకులు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్ధి నల్లారి కిరణ్కుమార్ రెడ్డి గారిని మరియు సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్ధి సుగవాసి బాలసుబ్రమణ్యం గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇప్పుడు ఉన్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. యల్లటూరు శ్రీనివాస రాజు. పాటూరులో ఇంటింటికి ప్రచారం చేసిన నాయకులు. ఎర్రిపాపయ్య గారిపల్లె హరిజనవాడ గ్రామస్థులు నాయకులకు ఘనస్వాగతం పలికారు అదేవిధంగా శివరాంపురం గ్రామ ప్రజలు స్వాగతం పలికి తమ సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో యెద్దల సుబ్బరాయుడు (ఎక్సఆర్టీసీ జోనల్ చైర్మన్), మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ అగ్రికల్చరల్ మార్కెట్ చైర్మన్ యెద్దల సాగర్, ఎక్స్ జడ్పీటీసీ లక్ష్మి నరసయ్య, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఎల్లయ్య ఎక్స్ సర్పంచ్, డాక్టర్ అరిగె రాంప్రసాద్, సిద్దవరం మురళీధర్ రెడ్డి, ఆదినారాయణ, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ నూకల రమేష్, శంకర రాజు, తోట శ్రీను, శివరామరాజు, రమేష్, పులి నరసింహ, ప్రశాంత్ భారతాల, ఆకుల చలపతి, బాబు, అమీర్, శ్రీను మద్దెల, వెంకటరమణ గౌడ్, క్రిష్ణయ్య, వెంకటసుబ్బయ్య, మహేష్, మహిళా నాయకురాలు వాణి పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల ప్రత్యేక ప్రార్ధనలు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం పార్లమెంట్ ఎన్డీఏ ఉమ్మడి తెలుగు దేశం ఎమ్ పి అభ్యర్ధి గంటి హరీష్ మాధూర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ మీరాన్ షరీఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఇమామ్ మౌలానా హఫీజ్ ప్రత్యేక (దువా) ప్రార్ధన లు జరిపి గంటి హరీష్ మాధుర్ కు దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మైనార్టీసెల్ అధికార ప్రతినిధి ముకరం హుస్సేన్, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి ఎండి బషీర్, జిల్లాటిడిపి మైనార్టీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజా అబ్బాస్, జనసేన నాయకుడు కరీముల్లా బాబా, తదితరులు పాల్గొన్నారు.

## పొట్లి గ్రామంలో నిమ్మక జయకృష్ణ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పాలకొండ మండలంలో పొట్లి గ్రామం నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు సర్పంచ్ గొర్ల కృష్ణ రావు తన అనుచరులతో కలిసి జనసేన అభ్యర్ధి నిమ్మక జయకృష్ణ(ఎన్ కే జయ కృష్ణ) ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్ గొర్లె గోవిందరావు, బెజ్జపురపు స్వాతి, బెజ్జిపురం సాంబినాయుడు మాజీ ఉప సర్పంచ్, బెజ్జిపురం శ్రీహరి నాయుడు, బేరి గణేష్ పాక్స్ డైరెక్టర్, ఎస్ నాగభూషణ్ రావు, అంపిలి రాంబాబు, జి నీలాద్రి, తదితరులు వైసీపీ నుంచి జనసేనలోకి చేరారు. వీరందరికీ ఎన్ కె జయ కృష్ణ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు వంద మంది జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గర్భనా సత్తిబాబు, అరకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, వీరగొట్టం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు మీసాల అక్కల నాయుడు, మీసాల శ్రీనివాస్ రావు మాజీ పాక్స్ అధ్యక్షులు, బెజ్జ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనానిపై అనుచిత వ్యాఖ్యలకు జగన్మోహన్ రెడ్డిపై ఫిర్యాదు




శతఘ్ని న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భీమవరంలో సిద్ధం బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు, జనసేన నాయకులు అజయ్ వర్మ ఠాగూర్ లు కలిసి శుక్రవారం చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ (సీ ఈ ఓ) ముఖేష్ కుమార్ మీనాకి ఫిర్యాదు చేయడం జరిగింది.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 20 ఏప్రిల్ 2024


## 29వ డివిజన్ లో సంకల్ప యాత్ర



శతఘ్ని న్యూస్: ఏలూరు: రాష్ట్రంలో వైసిపి పాలనలో పేదల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ కరువైందని, ఇటువంటి రాక్షస ప్రభుత్వం అవసరమా అన్నది ప్రజలు నిర్ణయించుకోవాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు.. ఏలూరు 29వ డివిజన్ లంకపేటలో గురువారం సాయంత్రం ప్రజా సంకల్పయాత్ర నిర్వహించారు. ఏలూరు జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు, టిడిపి నాయకులు మధ్యాహ్నాపు బలరాంతో కలిసి ఇంటింటికి వెళ్ళిన బడేటి చంటి కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. తనకు ఒక అవకాశం ఇస్తే ఏలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ సైకో సీఎం జగన్ తన అరాచక పాలన ద్వారా అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.. జగన్‌లా నీచ రాజకీయాలు చేయడం కూటమిలోని పార్టీలకు చేతకాదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని తేలిపోవడంతో సీఎం జగన్, వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వీటిని నమ్మవద్దని ఆయన హితవుపలికారు.. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న సభలకు ప్రజాదరణ అపూర్వంగా ఉందని, రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఈ కొద్ది రోజులు ప్రతిఒక్కరూ ఐక్యంగా పనిచేస్తే విజయంతో పాటూ భారీ మెజార్టీని సొంతం చేసుకోవచ్చునని బడేటి చంటి పేర్కొన్నారు..జనసేన ఇన్‌చార్జ్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, పాలకులు దోపిడీకి అలవాటు పడడంతో అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలంతా ఎదురు చూస్తున్నారని అన్నారు. మే 13 వ తేదీన జరుగబోయే ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బడేటి చంటి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన డివిజన్ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ వందనాల శ్రీనివాస్, డివిజన్ ఇంచార్జ్ వేగి ప్రసాద్, జనసేన నాయకులు అల్లు సాయి చరణ్, కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, జనసేన రవి, బుద్ధా నాగేశ్వరరావు, గొడవర్తి నవీన్, కోలా శివ, నూకల సాయి ప్రసాద్, జక్కా లక్ష్మీ రామ్మోహన్ రావు, మల్లపురెడ్డి సోంబాబు, టిడిపి డివిజన్ నాయకులు పెదపూడి రాంబాబు, జుంజు మోజేష్, కునిశెట్టి గురుమూర్తి, మరకాల మురళి, కంతేటి పరమేశ్వరరావు, కంతేటి అశోక్,చింతాడ దేవి, శ్రీరామ్ రమేష్, జనసేన డివిజన్ ఇంచార్జ్ రామిశెట్టి కళ్యాణ్, వీరమహిళలు కావూరి వాణిశ్రీ, కుర్మా సరళ, కొసనం ప్రమీల, గాయత్రి, బీజేపీ నాయకులు నాగం శివ, అనిల్ ఆచార్య మరియు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం, మనోభావాలు కాదు- వైసిపి ప్యాకేజీ కోసమే



శతఘ్ని న్యూస్: నంద్యాల: జనసేన నాయకుడు విశ్వనాథ్ కు ఆత్మగౌరవం, మనోభావాలు ముఖ్యం కాదని వైసిపి నాయకులు ఇచ్చే ప్యాకేజ్ కోసమే పార్టీ మారారని జనసేన నాయకులు గురు, రాచమడుగు చందు, సుందర్ లు ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జనసేన పార్టీలో వున్న సమయంలో విశ్వనాథ్ చేసిన అరాచకాలు బయటపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన సేన అధినేత పవన్ కళ్యాణ్ గతంలో విశ్వనాథ్ కు ప్రోగ్రామ్ కమిటీ, సమన్వయ కర్తగా పదవులు ఇచ్చారని అన్నారు.పవన్ కళ్యాణ్ పేరు, జనసేన పేరు చెప్పుకొని పలువురు వద్ద డబ్బులు వసూళ్లు చేశారని ఆరోపించారు. ఆత్మగౌరవం, మనోభావాలు దెబ్బతినడంతో వైసిపిలో చేరానని విశ్వనాథ్ చెప్పడం జబర్దస్త్ షో మించిపోయిందని ఎద్దేవా చేశారు. జనసేన పార్టీలో వుంటూ కూటమి తరుపున ఒక్క వార్డులో ప్రచారం చేశాడా, ఎవరినైనా పార్టీలో చేర్పించారా అని ప్రశ్నించారు. పార్టీ ఆదేశాల మేరకు ఒక్కసారైనా సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారు అని అన్నారు. పార్టీలో ఏమి చేయకపోవడంతో తెలుగుదేశం నాయకులు గుర్తించడంతో దూరంగా పెట్టడంతో 300 మందితో వైసిపి లో చేరానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సరిగ్గా వారం క్రితం ఎమ్మెల్యే శిల్పా రవినీ ఉద్దేశించి నాన్ లోకల్ నాయకులు, అరాచకాలు చేయడం శిల్పా కుటుంభానికి వెన్నెతో పెట్టిన విద్య అని ఆరోపణలు చేసిన మాటలు మర్చిపోయావా అని ప్రశ్నించారు. శిల్పా రవి ఇలాంటి నాయకులను పార్టీలో చేర్చుకునే ముందు అతని హిస్టరీ తెలుసుకుంటే అసలు విషయాలు తెలుస్తాయని అన్నారు. పది ఎల్లనుంచి మేము జన సేన లో వున్నాము, 2019 లో విశ్వనాథ్ పాత్ర తెలుసుకోవాలని అన్నారు. గతంలో ఓటు హక్కు లేకపోతే 2021 లో అప్లే చేసి తెప్పించామని అన్నారు. జనసేన అధిష్టానం వద్ద పదవులు తెచ్చుకోవడంతో ఇంతవరకు విశ్వనాథ్ చేస్తున్న అరాచకాలు సహించామని అన్నారు. సిరివెళ్ళకు పవన్ కళ్యాణ్ వస్తే భోజనం బిల్లులు ఇవ్వకుండా ఎగరగొట్టారని, కొన్ని దొంగబిల్లులు పెట్టీ డబ్బులు నొక్కారని ఆరోపించారు. విశ్వనాథ్ వెళ్లిపోవడంతో అతని వల్ల వెళ్లిపోయిన వెయ్యి మంది తిరిగి పార్టీలోకి వస్తున్నారని అన్నారు. నంద్యాలలో ఆత్మగౌరవం దెబ్బతింటే పిఠాపురం, తెనాలి లాంటి ప్రదేశాల్లో ప్రచారం చేయవచ్చుకదా అని ప్రశ్నించారు. మరో విశేషం ఏమంటే 2019లో మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి కి ఎన్నికల్లో ప్రచారానికి విశ్వనాథ్ ఖర్చుచేసాడని చెప్పడం విడ్డూరంగా వుందని అన్నారు. పవన్ కళ్యాణ్ ఒకే మాట చెప్పారు నాయకులు వస్తారు పోతారు జన సేన నాయకులు, కార్యకర్తలు శాశ్వితంగా వుంటారు అని చెప్పిన సిద్ధాంతాన్ని నమ్మి పనిచేస్తున్నామని అన్నారు. పేదవారి కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు అని అలాంటి ఆశయాలతో పవన్ కళ్యాణ్ జన సేన పార్టీ స్థాపించారని అన్నారు. సేవ చేయడానికి పార్టీలోకి వచ్చారు కానీ డబ్బు కోసం కాదన్నారు. డబ్బు కావాలంటే ఏడాదికి రెండు సినిమాలు తీస్తే కోట్లు వస్తాయని అన్నారు.స్కాం లు చేసేవారిని నేతలు నమ్మొద్దని పేర్కొన్నారు. పవన్ ఆశయాలు నెరవేర్చడం మా లక్ష్యం అన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించడానికి కష్టపడి పనిచేస్తామని అన్నారు. ప్యాకేజీ ల కోసం పార్టీలు మరేవారిని నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు మురళీ, బాబా పక్రుద్దీన్, వెంకి, భాస్కర్, సంజీవరాయుడు, తెలుగుదేశం నాయకులు మున్నా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో అయితా బత్తుల ఆనందరావు నామినేషన్



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం ఎన్డీఏ అభ్యర్థి తెలుగుదేశం అయితాబత్తుల ఆనందరావు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర నాయకులు మెట్ల రమణబాబు, జనసేన నాయకులు నల్లా శ్రీధర్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గజపతినగరం నియోజకవర్గ జనసేన పార్టీలో భారీ చేరికలు



శతఘ్ని న్యూస్: గజపతినగరం నియోజకవర్గం, దత్తి రాజేరు మండలం, వంగర గ్రామంలో మామిడి మహేష్, గంజి నరసింహారావు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల సభ్యురాలు శ్రీమతి పడాల అరుణమ్మ సమక్షంలో జనసేన పార్టీ కండువాళ్ళ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పడాల అరుణమ్మ మాట్లాడుతూ జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ గారిని భారీ మెజార్టీతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారని కోరారు. అలాగే పవన్ కళ్యాణ్ గారు ఆదేశాలు చేతికి పని చేనుకు నీరు అలాగే చంద్రబాబు నాయుడు గారి ఉమ్మడి మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ గురించి కూడా తెలియజేశారు అభివృద్ధి జరగాలంటే కూటమి గెలవాలి యువతకి ఉద్యోగ కల్పన రావాలి అంటే కూటం అభ్యర్థి గెలాలని అక్కడ విచ్చేసిన ప్రజానీకానికి తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి నాయకులు కిల్లాడి గణేష్, కొల్లి సత్యం, అల్లు తవిటి నాయుడు, కొల్లి సోమశేఖర్ మరియు జనసేన పార్టీ నాయకులు, గజపతినగరం సీనియర్ నాయకులు పడాల శరత్ చంద్ర, గజపతినగరం మండల అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు. యశ్వంత్, దత్తి రాజేరు మండల అధ్యక్షులు చప్ప అప్పారావు గారు, ఉమ్మడి ఉమ్మడి జిల్లా కార్యనివాహ నిర్వహణ కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, దత్తి రాజేరు మండలం సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, రామచంద్రరావు, సోషల్ మీడియా కన్వీనర్ సింహాద్రి ప్రవీణ్, పోల్ నాయుడు, మహేష్ జనసైనికులు, వీరమహిళలు, టిడిపి నాయకులు, టిడిపి కార్యకర్తలు మరియు బిజెపి నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఎన్డీఏ అభ్యర్థుల విజయం ఖాయం




శతఘ్ని న్యూస్: రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకట రమణ ఆధ్వర్యంలో ఎన్డీఏ అభ్యర్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం మరియు టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయం అని మలిశెట్టి వెంకట రమణ అన్నారు. జనసేన, టీడీపీ, బిజెపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తమ గెలుపు ఖాయం అని, రాజంపేట సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సుగవాసి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి రమణ, యద్దల సాగర్, రాజంపేట టిడిపి మండల అధ్యక్షులు గన్నేసుబ్బనర్సయ్య, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటల రామయ్య, జనసేన పార్టీ లీగల్ సేల్ కత్తి సుబ్బరాయుడు, భాస్కర్ పంతులు, లక్ష్మీనారాయణ, మనీ, జయరామయ్య, గోపి, చౌడయ్య, ఆచారి, గోపాల్, జనసేన వీరమహిళలు శిరీష, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.